


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 05 అక్టోబర్ 2025

పేజీలు - 08

# ఆటో డ్రైవర్ల సేవలో

## పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

**సేవే లక్ష్యం - పులివెందుల ప్రగతికే పునాది!**

**బీటెక్ రవి ఆధ్వర్యంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ భారీ ర్యాలీ,**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడపజిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత, కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, తుంగభద్ర ప్రోజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పాల్గొని డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం పులివెందుల పూల అంగళ్ల దగ్గర నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది ఆటో డ్రైవర్లు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని పథకానికి విశేష స్పందన ఇచ్చారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ...వార్త 2వ పేజీలో

కడపకు రాష్ట్ర స్థాయి

# 2వ ర్యాంకు

**స్వచ్ఛ్ సర్వేక్షణ్ తరహాలో రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అవార్డులు**

**స్వచ్ఛాంధ్ర పురస్కారాలు-2025 కడప జిల్లాకు రాష్ట్రస్థాయిలో 2, జిల్లా స్థాయిలో 48పురస్కారాలు**

**రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ గ్రామ పంచాయతీ విభాగంలో చెన్నూరు గ్రామ పంచాయతీ ఎంపిక**

**స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో గుండ్లకుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం**

**ఈ నెల 6న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధానోత్సవం**

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో జిల్లా స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులను ఈ నెల 6న రాష్ట్ర స్థాయి లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అంద జేస్తున్నట్లు జిల్లా స్థాయిలో ఈ నెల 6న సోమవారం సా.4 గం.లకు కలెక్టరేట్ సభా భవన్‌లో అవార్డుల ప్రధానం కార్యక్రమం జరుగునని జిల్లా కలెక్టర్ ... వార్త 2వ పేజీలో



అక్రమార్కులపై

# కన్నేసి ఉంచండి

**ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దు**

**పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై కన్నేసి ఉంచాలని ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన సబ్ డివిజన్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనం తరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించామని ముఖ్యంగా గంజాయి విక్రయించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ... వార్త 2వ పేజీలో



ఆటో డ్రైవర్లకు చంద్రబాబు


# పాలనలో బాసట

**కమలాపురంలో 1908 ఆటో డ్రైవర్లకు రూ.2.86 కోట్లు చెక్కు పంపిణీ**

**ఆటో డ్రైవర్లకు బాసటగా ఆటోలతో భారీ ర్యాలీ**

**స్వయంగా డ్రైవ్ చేసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు మాత్రమే కాకుండా, అందులో చెప్పనివి కూడా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక భద్రత కల్పించేందుకు చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద కమలాపురం నియోజకవర్గంలోని 1908 ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున మొత్తం రూ.2.86 కోట్లు చెక్కును శనివారం ఆటో డ్రైవర్లకు ... వార్త 2వ పేజీలో







అన్ని వర్గాల ప్రజల సంక్షేమం

# ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి తెలిపారు. శనివారం కూటమి ప్రభుత్వం చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమంలో భాగంగా గాంధీరోడ్డు లోని గాంధీజీ విగ్రహం నుండి మున్సిపల్ కార్యాలయానికి ర్యాలీగా ఆయన ఆటో డ్రైవర్లతో కలిసి చేరుకున్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2,90,243 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.435.36 కోట్లు జమ కావడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 1562 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ..23,430,00 కోట్లు నేరుగా వారి ఖాతాలలో జమ కావడం జరిగిందనని తెలియజేశారు. స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపట్టడం జరిగిందని ఆటో కార్మికులు ఇబ్బంది పడద్దనే ఉద్దేశంతో ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో లేని ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆటో కార్మికులందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ సిఈఓ, ప్రొద్దుటూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డిఎల్డీఓ జమ్మల మడుగు రామాంజనేయులు, ఎంపిడివొలు సూర్యనారాయణ రెడ్డి, రామ్ నాథ్ రెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ ... వార్త 2వ పేజీలో

పార్నపల్లి చిత్రావతిడ్యాంను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



**లింగాల మేజర్‌న్యూస్:** లిం గాల మండలంలోని పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ వద్దకు కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ హెచ్‌ల్‌సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. పులివెందుల ప్రాంతంలోని పీబీ సీ పులివెందుల బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్‌ను సంయుక్తంగా పరి శీలించారు. ఈ పర్యటనలో రిజర్వా యర్ నిర్వహణ, నీటి నిల్వలు మరియు సరఫరా వ్యవస్థలపై అధికా రులకు దిశానిర్దేశం చేశారు. కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పీబీసీ రిజర్వా యర్ ఈ ప్రాంతానికి 'జీవనాధారం' వంటిదని స్పష్టం చేశారు. తాగునీటిపై ప్రాధాన్యత పులివెందుల పట్టణంతో సహా చుట్టుపక్కల గ్రామాలన్నింటికీ ఏ ఒక్క రోజు కూడా తాగు నీటి కొరత రాకూడదని ఆయన అన్నారు. ఇది మా ..వార్త 2వ పేజీలో

## ఆటో డ్రైవర్ల సేవలో పథకం పులివెందులలో ప్రారంభించిన మంత్రి సవిత

(మొదటి పేజీ తరువాయి)



కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఆటో డ్రైవర్లు సమాజానికి సేవకులు. వారి జీవన ప్రమాణాలు పెంచే దిశగా ఈ పథకం ఒక చారిత్రాత్మక అడుగు" అని అన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా, పిల్లల విద్యా సాయం, వాహన మరమ్మతులకు సబ్సిడీ వంటి సౌకర్యాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి భరోసా కలిగించేలా ఈ పథకం అమలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## పార్నపల్లి చిత్రావతిడ్యాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

(మొదటి పేజీ తరువాయి)

మొట్టమొదటి ప్రాధాన్యత. వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**లీకేజీలకు చెక్:** రిజర్వాయర్ నుంచి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వరకు నీటి సరఫరా జరిగే పైప్‌లైన్లను, పంపింగ్ స్టేషన్లను ప్రతి వారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా లీకులు ఉంటే తక్షణమే మరమ్మతులు చేయాలని అయన సూచించారు.

**సాగునీరు వృథా వద్దు:** తాగునీటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన జలాలను రైతాంగానికి సాగు కోసం సమర్థవంతంగా అందించాలి. కాలువల్లో పూడిక లేకుండా చేసి, నీరు వృథా కాకుండా చూసే బాధ్యత ఇరిగేషన్ అధికారులదేనని స్పష్టం చేశారు. అనంతరం మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ చివరి ఆయకట్టుకు నీరు చేరాలన్నారు. తుంగభద్ర హెచ్ ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ, ప్రాజెక్టుల నిర్వహణలో సమర్థత అవసరమని తెలిపారు. నిల్వ సామర్థ్యంపై పట్టు రిజర్వాయర్ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని రకాల ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గేట్ల మరమ్మతులు, కట్ట భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన సూచించారు. సమయపాలన నీటి విడుదల విషయంలో కచ్చితమైన సమయపాలన పాటించాలన్నారు. రైతులకు ఏ రోజు నీరు అందుతుందో స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, నీరు చివరి ఆయకట్టు రైతుకు కూడా అందేలా చూడాలి, అని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటన ద్వారా, జిల్లా కలెక్టర్ హెచ్ఎల్‌సీ చైర్మన్ పీబీసీ రిజర్వాయర్ నిర్వహణపై పూర్తి నిబద్ధతతో ఉన్నామని, ప్రజల మరియు రైతుల నీటి అవసరాలను తీర్చడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో, చిన్నయ్య, పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, జలవనరుల శాఖ అధికారులు, వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి

### బాలికల హాస్టల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్




**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్‌కు సంబంధించి తాత్కాలిక భవనాలను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పరిశీలించారు. బాలికల వసతి సదుపాయాల కల్పనపై దృష్టి సారించిన ఈ ఉన్నతాధికారులు, న్యాక్ బిల్డింగ్. న్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న భవనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లి ?ఈ కార్యక్రమంలో పులివెందుల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్ డి ఓ చిన్నయ్య, పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు తొండూరు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ హరిత పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు చంద్రబాబు పాలనలో బాసట

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర టిడిపి ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఆర్డీవో జాన్ ఇర్విన్‌తో కలిసి అందించిన కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ఈ సందర్భంగా కమలాపురంలోని మూడు రోడ్ల కూడలి నుంచి టీడీపీ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి స్వయంగా ఆటో నడిపారు, అనంతరం పార్టీ కార్యాలయంలో పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆటో డ్రైవర్ల కుటుంబాల కోసం ప్రభుత్వం చేపట్టిన సంకల్పం ఇది అన్నారు, ముఖ్యంగా శ్రీ శక్తి' పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు ఆదాయం తగ్గకూడదనే ఉద్దేశంతో వారిని ఆదుకోవడం ప్రారంభించాం, అటు ఆటో, రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 చొప్పున నేరుగా అందించడం జరుగుతోందన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులకు రూ 436 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు, ఇది దేశంలోనే వినూత్నమైన మద్దతు అని సంక్షేమదాత చంద్రబాబు నాయుడు ఆయన మేధావితనంతో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు, ఒకపక్కల సంక్షేమం అందిస్తూ మరోపక్క రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ఆయనకే సాధ్యమని అన్నారు, అనంతరం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేధావి శ్రేష్ఠతకు, సంక్షేమ పాలనకు మారుపేరు, ఆటో డ్రైవర్ల కోసం తీసుకొచ్చిన ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలకు ఊరట లభించిందన్నారు, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ప్రతి వర్గానికి అండ ఉంటుంది అన్నారు, అలాగే ఆటోలు తోలుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా తోలుకోవాలని జాగ్రత్తలు తప్పిన ఎడల యాక్సిడెంట్ అయ్యి మన కుటుంబానికి దూరమయ్యే పరిస్థితి జరగకూడదని కోరారు, అదేవిధంగా ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు నేరుగా రూ.15,000 జమ చేయడం ద్వారా వారి జీవన



ప్రమాణాలు మెరుగవుతున్నాయి అని అన్నారు, ఈ పథకం పూర్తిగా పారదర్శకంగా అమలవుతోందని ప్రభుత్వం డ్రైవర్ల కు సంక్షేమాన్ని అందిస్తుందని చెప్పారు, అలాగే మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు తెలుపుతూ కమలాపురం - 257, వల్లూరు - 236, చెన్నూరు - 311, సీకే దీన్నె - 538, పెండ్లిమర్రి - 414, వియన్‌పల్లి - 152, మొత్తం కమలాపురం నియోజకవర్గంలో 1908 మంది లబ్ధిదారులు ఈ పథకం పొందారని తెలిపారు, చివరగా డ్రైవర్లంతా తమకు అందుతున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎంవి ప్రసాద్, నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కిషోర్, ఆరు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, నియోజకవర్గంలోని మండలాల టిడిపి అధ్యక్షులు, అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు, అధికారులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్బాషా, లేబాక నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల, నరసింహారెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దాదిరామయ్య, మస్తానయ్య, దివాకర్ రెడ్డి దివాకర్ రెడ్డి, పుత్తా ఎల్లారెడ్డి, తోట వెంకటేశ్వర్లు, నియోజకవర్గ రైతు నాయకుడు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, తోట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు..

## అక్రమార్కులపై కన్నేసి ఉంచండి

(మొదటి పేజీ తరువాయి)


జూదం,మట్కా నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోగుతామని పదేపదే అలాంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిని జిల్లా బహిష్కరణ చేయడానికి కూడా ఉపేక్షించమన్నారు. ఘర్షణలు పాల్పడే వారిపై రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్, సీఐ సీతారామరెడ్డి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

రాజనరసింహ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నారాయణ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి , మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, మహమ్మద్ గౌస్, మోతుకూరు బాల, జనసేన నాయకులు శివకుమార్, జిలాన్, మురళి, బిజెపి నాయకులు వంకదారి నరేంద్ర, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన హజరత్ మహబూబ్ సుభాని స్వామి దర్గా ఉత్సవం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు గ్రామము నందు నూతనంగా నిర్మించినటువంటి శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుబ్బాని స్వామి వారి దర్గా వద్ద ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కలసపాడు మరియు మండలంలోని నూతనంగా నిర్మించినటువంటి దర్గా వద్దశనివారం ఉదయం 10.00 గంటల నుండి బండలాగుడు పందెములు ప్రారంభమైనవి. వచ్చినటువంటి ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎటువంటి సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు కలసపాడు ఎస్ఐ హెల్ తిమోతి ప్రత్యేక బంధమస్తూ నిర్వహించారు

## కడపకు రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాకు రాష్ట్రస్థాయిలో రెండు పురస్కారాలు వరించాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ గ్రామ పంచాయతీ విభాగంలో చెన్నూరు మండలం,చెన్నూరు గ్రామపంచాయతీ ఎంపిక కాగా,స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,గుండ్లకుంట గ్రామం,పెద్దముడియం మండలం ఎంపికైంది.

**జిల్లాస్థాయిలో 13 విభాగాలకు 48 పురస్కారాలు.**

స్వచ్ఛ మునిసిపాలిటీ అవార్డుకు జిల్లా స్థాయిలో కడప మున్సిపాలిటీ ఎంపికైందని తెలిపారు. ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీ ల విభాగంలో జిల్లా లోని నాలుగు మండలాలకు పురస్కారాలు అందాయని, అలాగే ఉత్తమ గ్రీన్ అంబాసిడర్స్ విభాగంలో ఐదు మంది విజేతలుగా నిలిచారని తెలిపారు. పట్టణాలు, గ్రామ పంచాయతీలు,పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి, వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరచిన వారికి అవార్డులు దక్కాయని తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ - రీయూజ్ %- రీసైకిల్' చేయడం వంటి విషయాల్లో సరికొత్త ఆలోచనలు చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం విజేతలుగా ఎంపిక చేసిందని ఆ ప్రకటనలో తెలిపారు.

**స్వచ్ఛాంధ్ర పురస్కారాల పూర్తి వివరాలు..**

**రాష్ట్రస్థాయిలో 2 పురస్కారాలు**

2 విభాగాల్లో వైయస్సార్ కడప జిల్లాకు రాష్ట్రస్థాయి పురస్కారాలు వరించాయి. రాష్ట్రస్థాయిలో... స్వచ్ఛ గ్రామ పంచాయతీ విభాగంలో చెన్నూరు మండలం, చెన్నూరు గ్రామపంచాయతీ ఎంపిక కాగా,స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,గుండ్లకుంట గ్రామం,పెద్దముడియం మండలం ఎంపికైంది.

**జిల్లాస్థాయి పురస్కారాలు- 48 ర్యాంకులు**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పలు ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు అవార్డులు ప్రకటించింది. జిల్లాస్థాయిలో 13 విభాగాలకు 48 పురస్కారాలు దక్కాయి.స్వచ్ఛ మునిసిపాలిటీ అవార్డుకు జిల్లా స్థాయిలో కడప మున్సిపాలిటీ ఎంపికైంది.

**ఎంపికైన స్వచ్ఛ గ్రామ పంచాయతీలు-4**

గోపవరం మండలం బేతాయపల్లి గ్రామపంచాయతీ, పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ, చాపాడు మండలం చాపాడు గ్రామపంచాయతీ, చెన్నూరు మండలం బయనపల్లి గ్రామపంచాయతీలు స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా ఎంపికయ్యాయి.

**ఎంపికైన ఉత్తమ గ్రీన్ అంబాసిడర్లు-5**

ఉత్తమ గ్రీన్ అంబాసిడర్లుగా చెన్నూరు పంచాయితీకి చెందిన రవి, రంగ సముద్రం పంచాయితీకి చెందిన ఎం మణిరత్నం, వేపరాల పంచాయితీకి చెందిన బి శంకర్, రాజుపాలెం పంచాయితీకి చెందిన పి సుందరం, నంద్యాలం పేట పంచాయితీకి చెందిన భాగ్యమ్మ ఎంపికయ్యారు.

## ఖాజీపేట జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు ఈరోజు మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల అంకిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గేమ్స్ వాలీబాల్ కబడ్డీ కోకో షటిల్ బ్యాడ్మింటన్ చెస్ యోగ క్రీడలను 9వ తారీకు మరియు 10వ తారీకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపేట నందు నిర్వహిస్తున్నామని కావున ఖాజీపేట మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల లెవెల్ గేమ్స్ నందు పాల్గొని క్రీడలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతరం ఎస్.జి.ఎఫ్ మండల కోఆర్డినేటర్ సుమన్ మాట్లాడుతూ గేమ్స్ లో పార్టిసిపేట్ చేయాలి అంటే కచ్చితంగా లీఫ్ యాప్ నందు స్టూడెంట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోనీ అన్ని పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరవేరిన మరో హామీ..ఆటో డ్రైవర్ల సేవలో

### ఇది మంచి ప్రభుత్వానికి నిదర్శనం-జనసేన ఇంఛార్జీ డా.హరీష్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** చెప్పిన విధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో మరో హామీని నెరవేర్చిందని జనసేన నియోజకవర్గ ఇంచార్జి డా.హరీష్ వెల్లడించారు. శనివారం స్థానిక ఆటో డ్రైవర్లతో కలిసి ఆ పథకం లబ్దిపై ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డీసిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి బాటలో పయణిస్తోందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు పరుస్తున్నా ప్రభుత్వం కూటమినే అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అర్హులైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆటో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయచంద్ర, లక్ష్మణ్, మల్లికార్జున, శ్యామ్, దేవా, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీలో పోస్టర్ ఆవిష్కరణ

### డిమాండ్ల సాధనకు సమ్మెకు సై అంటున్న ఉద్యోగ కార్మికుల సంఘాలు

### ఈనెల 15 నుంచి నిరువదిక సమ్మెకు సిద్ధం జేఏసీ నాయకులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉద్యోగులు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కార దశగా యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని జయసి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అక్టోబర్ 15వ తేదీన జరగబోయే నిరవధిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆర్టీపీపీ లోని పవర్ హౌస్ గేటు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సమ్మెను నివారించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం చొరవ చూపకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. సమ్మె జరిగితే రాష్ట్రంలోని రైతులకు సాగునీరు, తాగునీరు సరఫరా సహా విద్యుత్ ఉత్పత్తి పంపిణీలో అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. పూర్తి బాధ్యత ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీ సీతారామస్వామి 13వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని బొప్పాపురం గ్రామంలో సీతారామ స్వామివారి 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తజనుల సమక్షంలో అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తమ సతీమణి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డితో కలిసి భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్సీ, ఆయన సతీమణి మరియు ఆదిత్య రెడ్డి దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, రఘు రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వక్ఫ్ బోర్డు భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు

### వక్ఫ్ బోర్డు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ అలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వక్ఫ్ బోర్డు భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వక్ఫ్ బోర్డు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ అలీ స్పష్టం చేశారు. శనివారం ఆయన ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కోట్ల రూపాయలు విలువచేసే భూములు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయని వాటిని ఎవరు అన్యాక్రాంతం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి, ఆక్రమణలు తొలగించేందుకు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. మంత్రి ఫరూక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరులో ఉన్న బోర్డు భూములను పరిశీలించేందుకు వచ్చామని ఇక్కడ చాలా భూములు ఆక్రమణకు గురైనట్లు గుర్తించినట్లు తెలిపారు. చట్టంలో ఎక్కడ ఈ భూములను విక్రయించేందుకు హక్కులు లేవని ఇలా ఎవరైనా చేసి ఉంటే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో కేసులు వేస్తామని ఆక్రమణలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇన్స్పెక్టర్, బోర్డు డైరెక్టర్లు, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### జనసేన నేత డా.దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. శనివారం ఆటో డ్రైవర్లతో కలిసి ఆటో నడిపారు. అనంతరం ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తోందన్నారు. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో చెప్పిన హామీలే కాకుండా ఇవ్వన్ని హామీలు అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం కూటమినే అన్నారు. సిఎం చంద్రబాబు, డీసిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు.


## క్రీడలతో మానసిక ప్రశాంతత లభ్యం

### - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి - రవణా ఖర్చులకు రూ.10 వేలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ప్రశాంతత లభ్యమవుతుందని టిడిపి వేంపల్లె మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం జర్నలిస్ట్ క్రీడాకారులకు రవాణా ఖర్చుల కోసం రూ.10వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతపురంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ పాల్గొని మంచి ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టిడిపి నాయకుడు దక్కారమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని సన్మానించిన రఘునాథరెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా నియమితులైన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివీడు సర్పంచ్ రఘునాథ రెడ్డి పూలమాల, శాలవాతో సత్కరించడం జరిగింది. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దేవుని ఆశీస్సులతో మరిన్ని పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.

## ఆర్జేయూపి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఆర్జేయూపి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ యంయల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిచే సత్కరించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఉపాధ్యాయ రంగంలో విశిష్ట సేవలందించి రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీవల అవార్డు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులకు,పదవీవిరమణ చెందిన సీనియర్ ఉపాధ్యాయులకు ఆర్జేయూపి సత్కరించనున్నట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రాడ్యుయేట్ యంయల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పాఠశాల ఆర్జేడీ శామ్యూల్, కడప జిల్లా డీఈవో షంసుద్దీన్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు.

## కలసపాడు పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు పోలీసు స్టేషన్ నందు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను వాసులు కలసపాడు మండల రౌడీ షీటర్ లు మరియు సస్పెక్ట్ షీటర్లను కౌన్సిలింగ్ చేసి భవిషత్తు లో ఎటువంటి చట్ట వ్యతిరేకమైన చర్యలను చేయకూడదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆర్థిక ఎదుగుదలే చంద్రన్న లక్ష్యం

**– ఆటో డ్రైవర్ల వాహన మిత్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి – రవాణా, ట్రాఫిక్ పోలీసులు పైసల కోసం ఒత్తిడి తెస్తే, నా దృష్టికి తీసుకురండి – వాహన మిత్ర పథకం అమలు కార్యక్రమంలో – టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి**

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని, పేదల ఆర్థిక ఎదుగుదలే ఆయన లక్ష్యమని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో శనివారం జరిగిన వాహన మిత్ర పథకం అమలు కార్యక్రమంలో వేదికపై శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ పథకం హామీ ఇవ్వలేదని, అయినా ఆటో డ్రైవర్ల కష్టాన్ని చూసి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని చెప్పారు. ఆటో నడిపి రూ,1000 సంపాదిస్తే, డీజిల్ ఫోను మిగిలేది కేవలం రూ,400 వందలే అని, ఇంటి అద్దెలు, ఖర్చులు, పిల్లల చదువులతో సతమతమవుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం ఎంతగానో ఆర్థికత చేకూరుస్తుందని అన్నారు. బస్టాండ్ లో ఆటో బస్టాండ్ కు అనుమతి ఇప్పించామని గుర్తు చేశారు. ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ పోలీసులు పైసలు అడిగితే, పైసా ఇవ్వద్దని, ఒత్తిడి తెస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం వారికి జీతభత్యాలు చెల్లిస్తుందని, వారికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఏమాత్రం లేదన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా క్రమశిక్షణ పాటించి, ప్రయాణికులను వారి, వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. గత ప్రభుత్వం ఆటో యజమానులకు లబ్ధి చేకూర్చిందని, ఈ ప్రభుత్వం లైసెన్స్ ఉన్న ఆటో డ్రైవర్లకు నేరుగా వారి ఖాతాల్లోకి రూ, 15000 జమ చేసిందన్నారు. ప్రయాణికులను గమనించి ఆటోలలో ఎక్కించుకోవాలని, గంజాయి రవాణా చేసే వ్యక్తులు ఆటోలలో ఎక్కితేట, పోలీ సులు పరిశీలించినట్లయితే ఆటోలను స్వాధీనం చేసుకుంటారని చెప్పారు. చంద్రబాబు చేతుల మీదుగా 2,90,234 మంది ఆటో రిక్షా, మాక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ, 435.35 కోట్లు జమ అయ్యిందన్నారు. లబ్ధి చేకూరని డ్రైవర్లు సచివాలయంలో పొరపాట్లను సరిదిద్దుకొని లబ్ధి పొందాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే సమస్య పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



### ఫైన్ వేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు: గోవర్ధన్

ప్రయాణికులు ఎక్కుతున్న, దిగుతున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు కొట్టి ఫైన్ వేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పార్కింగ్ స్థలాలు లేవని, ఫైన్ వేసి డబ్బులు రాబట్టుకుంటే డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి దిగజారుతుందన్నారు. ద్విచక్ర వాహా నాలకు లాక్ చేసి చలానా వసూలు చేయడం సరికాదన్నారు. ఏది ఏమైనప్పటికీ ఆటో డ్రైవర్లకు ఈ రోజు పండుగ దినం అన్నారు.

### ప్రజా సంక్షేమ పాలన: హరి ప్రసాద్

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని, గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను రద్దు చేస్తే, కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది అని, ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అనంతరం 11 456 మంది ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లు, ఆటో యజమానులకు రూ, 17,18,40,00 చెక్కును ఆటో యూనియన్ నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మద్యం పాలసీలో దొందూ దొందే

**– రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ చేశాయి**

**– టిడిపి కూటమి, వైకాపాలపై తులసిరెడ్డి ధ్వజం**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మద్యం పాలసీలో వైకాపా, టీడీపీ కూటమి పార్టీలు దొందూ దొందే అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ పార్టీల ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ చేశాయన్నారు. మండలానికి నాలుగు మద్యం, నలభై బెల్ట్ షాప్ లన్న విధంగా తయారైందన్నారు. అన్నమయ్య జిల్లా, మొలకల చెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారన్నారు. రూ. 1.75 కోటీ విలువ చేసే నకిలీ మద్యం, పరికరాలు, 9 మంది కూలీలు, బ్రాందీ, బెల్ట్ షాప్ ల నిర్వాహకులను అదుపులోకి తీసుకోవడం గమనార్హం అన్నారు. అలాగే మద్యం మత్తులో అనేక అనర్థాలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మదనపల్లిలో ఇద్దరు చిన్నారులు తమ తల్లి మద్యానికి బానిసై సంగటి కర్రతో కొడుతుందని పోలిసులకు ఫిర్యాదు చేశారని, ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. బెల్ట్ షాప్ లను, నకిలీ మద్యం తయారీ కేంద్రాలను అరికట్టాలన్ని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.



# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును వెంటనే ఆపాలి

**ఏపీ ప్రభుత్వం స్పందించాలి, కేంద్రం జోక్యం చేసుకోవాలి. – రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడాలి.**

**– ఎ. రఘునాథ రెడ్డి , కన్వీనర్, రాయలసీమ ఆకాంక్షల వేదిక**

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కర్నాటక ఆల్మట్టి డ్యాం ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచే ప్రయత్నం సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తున్నదని, ఈ దుర్మార్గాన్ని ఆపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించాలని, కేంద్రం జోక్యం చేసుకోవాలని రాయలసీమ ఆకాంక్షల వేదిక కన్వీనర్ ఎ. రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ పెంపు వల్ల కర్నాటక 150 టీఎంసీ నీటిని నిల్వ చేసి, 250 టీఎంసీని అక్రమంగా వినియోగించవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీ నీరు తెలుగు రాష్ట్రాలకు ఇప్పటికే సరిపోవడం లేదని, ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు రాయలసీమలో నీటి కొరతను తీవ్రతరం చేసి, వ్యవసాయం దెబ్బతింటుందని, రైతులు నష్టపోతారని అన్నారు. గతంలో ఆల్మట్టి ఎత్తును 509.016 నుంచి 519.6 మీటర్లకు పెంచినప్పుడు వివాదం తలెత్తిందని ఆయన గుర్తు చేశారు. కర్నాటక బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ డ్రాఫ్ట్‌తో 65% నీటి ప్రవాహం ఆధారంగా రూ.70 వేల కోట్లు కేటాయించడం 1956 చట్టాన్ని ఉల్లంఘించడమేనని రఘునాథ రెడ్డి ఆరోపించారు. కృష్ణా జలాలను 75% నమ్మకమైన ప్రవాహం ఆధారంగా పంచాలని, ఆల్మట్టి ఎత్తును 519.6 మీటర్లకు పరిమితం చేయాలని, బచావత్ కేటాయింపులను అమలు చేయాలని ఆయన కోరారు. కర్నాటక చట్టవిరుద్ధ చర్యలను అరి కట్టి, రాయలసీమ రైతుల నీటి హక్కులను కాపాడాలని రాయలసీమ ఆకాంక్షల వేదిక డిమాండ్ చేస్తోందని రఘునాథరెడ్డి అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సముయత్తం కావాలి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున తేదీ 4-10-2025 వ శనివారం ఉ.10గంటలకు జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు క్యాంప్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సముయత్తం కావడానికి అన్ని నియోజకవర్గ వర్గాల కార్మకర్తల సమావేశం జిల్లా వ్యాప్తంగా 7-10.2025 కమలాపురం 8-10-2025 బద్వేల్9.10- 2025 మైదుకుర్10-10-2025 ప్రొద్దుటూరు11-10-2025 జమ్మలమడుగు12-10-2025 పులివెందుల13-10-2025 కడప నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ నాయకులు నాగేశ్వరావు, మల్లయ్య,బీసీ గంగులు, ఎస్ వి రమణ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపికలను సద్వినియోగం చేసుకోండి

**ప్రధాన ఉపాధ్యాయుడు జి. వెంకట సుబ్బారెడ్డి**

**మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎన్. కొండయ్య**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో భాగంగా అండర్ 14 - 17 విభాగాలకు చెందిన బాల బాలితులకు ఈనెల 10వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్వేల్ నందు టీమ్ గేమ్స్ మరియు ఎస్జీఎఫ్ సెలక్షన్ నిర్వహించబడునట్లు ప్రధాన ఉపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి మరియు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎన్. కొండయ్య తెలిపారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్, చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు యోగ పోటీలు నిర్వహించబడును. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాల్సిందిగా వారు తెరపడమైనది.

## నేడు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ఓర్సు బాల కొండయ్య,బత్తల జానకిరామ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వడ్డెరలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారు అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వడ్డెరలు మరింత ఎదిగేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ, సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. వడ్డెరల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి తగు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ సమావేశానికి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులందరు తప్పనిసరిగా హాజరై జయప్రదం చెయ్యాలని వారు కోరారు.

## సమస్యలు పరిష్కరించుకుంటే ఈనెల 15 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరిక



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యుత్ సంస్థ లో పనిచేయుచున్న విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటే ఈ నెల 15 తరువాత ఏ క్షణమైనా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్తామని, శనివారం కడప జిల్లా విద్యుత్ ఎస్ ఈ ఎస్ రమణ కు సమ్మె నోటీసును జిల్లా విద్యుత్ జేఏసీ నాయకులు అందజేశారు రెండో దశ ఉద్యమంలో భాగంగా 6.10.25 వ తేదీ విశాఖపట్నం కార్పొరేట్ ఆఫీస్ దగ్గర ధర్నా 8.10.25 తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ దగ్గర ధర్నా 13.10.25 చలో విజయవాడ 14.10.25 వర్క్ టు రూల్ పాటిస్తామని అప్పటికీ విద్యుత్ యాజమాన్యం మా సమస్యలకు సానుకూల పరిష్కారం తీసుకోకపోతే 15వ తేదీ తర్వాత ఏ క్షణమైనా మెరుపు సమ్మెకు వెళ్తాం కార్యక్రమంలో జిల్లాజేఏసీ చైర్మన్ బర్నబాస్ కన్వీనర్ ఎం.వి చలపతి జేఏసీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఫయాజ్ బేగ్, యా కో బు, రమేష్‌రెడ్డి, పురుషోత్తం యూనియన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు

# నేడు శ్రీరామ పాదుకలు నాటక ప్రదర్శన

## ఇంటాక్ కన్వీనర్ లయన్ చిన్నప రెడ్డి

**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** నాటక రంగ ప్రముఖులు , నంది అవార్డుల గ్రహీత, సవేరా ఆర్ట్స్ వ్యవస్థాపకులు దివంగత కీ.శే. ఆలూరు వెంకటయ్య సంస్మరణ సభ సందర్భంగా ఈనెల 5 వ తేదీన ఆదివారం కడప కళా క్షేత్రంలో ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, పోతుల ఓబులరెడ్డి కంచమ్మ సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్, లయన్ ఖాసిం ఖాన్ ఆధ్వర్యంలో శ్రీరామ పాదుకలు నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఇంటాక్ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్య పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మెమెంటోలు ప్రదానం చేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొన దలచిన వారు 9985172386 నంబర్ లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర పర్యాటక ఎక్సలెన్సీ అవార్డు పొందిన యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావుకు ఆలూరు వెంకటయ్య స్మారక పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. కళాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నగరంలో ఆటోవాలా భారీ ర్యాలీ




**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్, క్యాబ్ డ్రైవర్లకు రూ, 15000 ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని అధికారికంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలో అప్సర సర్కిల్ నుండి వైయస్సార్ ఆడిటోరియం వరకు ఆటోవాలా భారీ ర్యాలీ నిర్వహించి, జై చంద్రబాబు, శ్రీనివాసరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ర్యాలీలో పాల్గొని, ఆటోలో, కాకి దుస్తులతో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిరంతరం పేదల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఏడు ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అన్నారు. సు పాలన కొనసాగిస్తూ, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ, ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ, ఆటో డ్రైవర్ల ఆర్థిక అభివృద్ధికి ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబును మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన వాతావరణ నిర్మాణానికి సామాజిక భాగస్వామ్యం ఎంతైనా అవసరం

### సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు సామాజిక భాగస్వామ్యం ఎంతైనా అవసరమని సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ పేర్కొన్నారు. శనివారం సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముఖ్యమైన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన 200 మీటర్ల సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు ఇరువైపులా, కనీసం 10 అడుగుల ఎత్తు ఉన్న వివిధ జాతులకు చెందిన సుమారు 120 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు కళాశాలను సుందరీకరించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని, మొక్కలన్నింటికీ రక్షణ ఫెన్సింగ్‌ను విరాళంగా అందించిన పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ పట్ల కళాశాల నిబద్ధతను తెలియజేస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించారు.

# ఏపి ఇంటర్ పరీక్షల షెడ్యూల్ 2026 విడుదల



**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్) :** రాష్ట్రంలో వచ్చే ఏడాది జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది 23వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలన్నీ ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు జరుగుతా యని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.సబ్జెక్టుల వారిగా పరీక్షలు ఉంటాయన్నారు. ఇందులో బాగంగా ఫిబ్రవరి 23న మొదటి సంవత్సరం 2వ లాంగ్వేజ్ పేపర్ I 24న రెండో సంవత్సరం 2వ లాంగ్వేజ్ పేపర్ II, 25న మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ I, 26న రెండో సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ II, ఉందని చెప్పారు అంతే కాకుండా 27న మొదటి సంవత్సరం హిస్టరీ పేపర్ I, 28న రెండో సంవత్సరం హిస్టరీ / బోటనీ పేపర్ I,మార్చి 2న మొదటి సంవత్సరం మ్యాథ్స్ పేపర్ I, 3న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - IIA / సివిక్స్ II, 5న మొదటి సంవత్సరం జూలాజీ / మ్యాథ్స్ - IB, 6న రెండో సంవత్సరం జూలాజీ II / ఎకనామిక్స్ II, 7న మొదటి సంవత్సరం ఎకనామిక్స్ I, 9న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - IIB, 10న మొదటి సంవత్సరం ఫిజిక్స్ I, నిర్వహి స్తారు .11వతేదీన రెండో సంవత్సరం ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ II, 12న మొదటి సంవత్సరం కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ I, 13న రెండో సంవత్సరం ఫిజిక్స్ - II, 14న మొదటి సంవత్సరం సివిక్స్ I, 16న రెండో సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ II, 17న మొదటి సంవత్సరం కెమిస్ట్రీ I, 18న రెండో సంవత్సరం కెమిస్ట్రీ II, 20న మొదటి సంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ I, 23న రెండో సంవ త్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ I, 24న మొదటి సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్ /జియోగ్రఫీ I ఉంటుందని అన్నారు

# ఉపాధ్యాయులసమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వముపైపోరుకు సిద్ధం. కండి

**పోరాటాలతోనైనా మన సమస్యలను పరిష్కరించుకుందాం.. - అక్టోబర్ 7న ఛలో విజయవాడ జయప్రధానికి పిలుపు.**

**- ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, సి.రామచంద్రారెడ్డి.**





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలని ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, చింతంరెడ్డి రామ చంద్రారెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 7వ తేదీ ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్య క్రమంలో భారీ ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనిజయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకవర్గాలుఘోరంగావిఫలమవుతున్నాయని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఆశించారన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీల ఇచ్చారని, ఆ హామీలను నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి 16 మాసాలకు కావస్తున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2023 జూలై 1వ తేది నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ వైపుగా చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన డి.ఎ లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో ఉన్నాయన్నారు. డి.ఎ లకు పెండింగ్ డి.ఏలు గా నామకరణం చేసిన ఘనత పాలకవర్గాలకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలు మాత్రమే చెల్లించిందని, మిగతా 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని అసెంబ్లీ సాక్షిగా తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపించారు. తక్షణం పెండింగ్ డి.ఏ లతో పాటు, బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో నెలకొని ఉన్న అసంబద్ధాలను తొలగించాలని, 72, 73, 74 జీవోలను అమలు చేయాలని వారు కోరారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలలలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి, హై స్కూల్ ప్లస్ పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియమాకాలను తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారీతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు కారుణ్య నియమాకాలకు నోచుకోక దుర్భర జీవితాలను గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే సుప్రీం తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్ లో జరగబోయే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయూ, హెచ్ఎమ్ఎ సంఘాల నాయకులు కె.సుధాకర్, కె.శ్రీకాంత్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, రమేష్ రాజా, టి.శ్రీనివాసులు, గంజి పెంచలయ్య, ఎస్.మస్తాన్ వలి, ఎద్దు జకరయ్య, వెంకటసుబ్బయ్య, పి.చక్రపాణి, మునెయ్య, లాజరయ్య, కొండయ్య, శేషాద్రి, విజయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు...

# ఎగువపల్లి గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ శతజయంతి విజయదశమి ఉత్సవాలు

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతజయంతి మరియు మాధవరవు, సదాశివారావు గురిజి లకు పూలమాలలు వేసి టెంకాయ కొట్టారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించారు.విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భరతమాత ఫొటోకు మరియు దుర్గమ్మకు,మరియు డాక్టర్, కేశవరావ్, బలీరాం ఆర్ఎస్ఎస్ శతజయంతి మరియు మాధవరవు, సదాశివారావు గురిజి లకు పూలమాలలు వేసి టెంకాయ కొట్టారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించారు.పులివెందుల పరిసర ప్రాంతంలోని మురారిచింతల సంగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత ఎంపీడీ ఓ విజయరాఘవరెడ్డి ముఖ్య వక్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పయనంలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం ప్రధాన స్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో, యువతలో జాతీయం భావజాలాన్ని పెంపొందించడంలో



ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. "ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం లో ఐక్యతా భావం పెరగడం వల్లే దేశం బలపడుతుంది. ఆర్ఎస్ఎస్ భావజాలం అందరికీ స్ఫూర్తినిస్తుంద"ని అన్నారు.కార్యక్రమంలో మండల ప్రముఖులు మధు, పులివెందుల-లింగాల-వేముల మండలాల ఖండ కార్యవాహ సర్వేశ్వరరెడ్డి, మురారిచింతల,దిగువపల్లి ఎగువపల్లి గ్రామాల నుండి హిందువులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జారుడు రహదారిని శుభ్రపరచి ప్రజలకు ఉపశమనం కలిగించిన రావులపల్లె ఉపసర్పంచ్



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఖాజీపేట రావులపల్లె మార్గ మధ్యంలో వక్కిలేరు వాగు ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు వక్కిలేరు వాగులోని నీరు చెక్ డ్యాం పై పొర్లి రోడ్డుపై ప్రవహిస్తూ ఉంది. చాలా రోజుల నుండి నీరు ప్రవహిస్తుండడంతో దారి అంత పాచిపట్టి ఉంది. పాచి పట్టడం వలన పాదాచారులు, వాహనదారులు దారి వెంబడి జారి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. పరిస్థితిని గమనించినరావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి తన సొంత ఖర్చుతో రోడ్డుపై జారకుండా ఉండేందుకు ట్రాక్టర్ బ్లేడ్ తో శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు.గ్రామస్తులు ఈ చర్యను అభినందిస్తూ "ప్రజా ప్రతినిధులు సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ముందుకు రావడం సంతోషకరం" అని ఉపసర్పంచ్ స్వయంగా వచ్చి పని చేయడం గర్వకారణమని ఇలాంటి ప్రజా ప్రతినిధులు ఉంటే గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా సాగుతాయని" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి (బాబు),తవ్వా శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమం పై సంతకాల సేకరణ

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చపాటి రామ సుధాకర్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా అవకతవకలపై అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఓట్ చోర్ గద్దీ చోడ్ అనే కార్యక్రమం మైదుకూరు నియోజకవర్గం లో చాపాటి రామ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో గత వారం నుండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఇప్పటివరకు మైదుకూరు నియోజకవర్గం లో దాదాపు వేయి మందితో సంతకాల సేకరణ జరిగింది. ఈ నెల 15వ తారీకు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ ప్రజల ఓట్లను దోచుకోని గద్దెనెక్కింది. ఈ దేశ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం లో జరుగుతున్న ఓట్ల చోరీ అంశాన్ని పకడ్బందీ సాక్షాదారాలతో దేశ ప్రజల ముందు ఉంచారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘంలో జరుగుతున్న అవక తవకలను వీటికి వత్తాసు పలికే కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయడంతో పాటు ప్రజల్లోకి విస్తృతంగా ఈ అంశాన్ని దేశవ్యాప్తంగా తీసుకుపోతున్నది. ముఖ్యంగా యువత మేధావి వర్గం దీనిపైన దృష్టి పెట్టి రాజ్యాంగం మన కల్పించిన ఓటు హక్కు పవిత్రతను కాపాడాలని కోరుచున్నాము

# ఖాజీపేటలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాన్ని శివ భక్తేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘం స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో మండల సంఘ నాయకులు పాల్గొని, స్వయంసేవకుల ఐక్యత, సేవా భావం, దేశభక్తి పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వయంసేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# దాసరి బాబును సన్మానించిన రాష్ట్ర కాపునాడు ప్రధాన కార్యదర్శి పోతులూరయ్య



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా నియమితులైన దాసరి బాబును మైదుకూరులో మర్యాదపూర్యకంగా కలిసి సన్మానించి,అభినందనలు తెలిపిన రాష్ట్ర కాపునాడు ప్రధాన కార్యదర్శి సేగినేని పోతులూరయ్య.ఈ కార్యక్రమంలో మైదుకూరు తెలుగుదేశం నాయకులు ఆకుల కృష్ణయ్య,బండి అమర్నాథ్, భూమిరెడ్డి శ్రీనివాసులు,పోతురాజు,గురు వంశీ పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటం ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు లబ్ది



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం బద్వేల్ పట్టణం లో నియోజకవర్గం స్థాయి ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం లో కలసపాడు కి చెందిన లబ్ధిదారులు హాజరు అయి ఆటో డ్రైవర్ల కష్టాలు కూటమి ప్రభుత్వం గుర్తించి సంవత్సరానికి 15000 రూపాయలు అందించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులతో పాటు కలసపాడు మండలం డిప్యూటీ ఎంపీడీఓ మురళి మోహన్ , సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లు సిద్దేశ్వర రెడ్డి, ప్రసాద్, నరసింహ పాల్గొన్నారు.

# కార్మికులకు అవగాహన సదస్సు




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగర సమీపాన ఏర్పాటుచేసిన కొప్పర్తి ఇండస్ట్రీస్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రీలో పని చేస్తున్న వ్యక్తులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ మొదల అంశాలపై అవగాహన కలిగించారు, ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్, ఎంప్లాయిస్ ఇన్సూరెన్స్ కంపెనీ యాక్ట్, ఆర్టికల్ 14, 19, 21, 31, సమాన పనికి సమాన వేతనం, మెటర్నరిటీ బెనిఫిట్ యాక్ట్, దిశ ఆక్ట్, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్, డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, క్యాస్ట్, ఇన్కమ్, సదరన్ సర్టిఫికెట్లు, పీసీ అండ్ పి ఎన్ డి టి చట్టం, బాల్య వివాహాలు, నల్సా పథకములు, లోకదాలత్ వంటి విషయాలపై కార్మికులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎం.రేష్మ, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కడప, శ్రీ ఎం.వెంకట ఈశ్వర్ ప్రసాద్ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కడప, మిస్.ఆశా ప్రియా స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి కడప, శ్రీ కే. సురేంద్రారెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ ప్రొద్దుటూరు, ఇండ స్ట్రియల్ జనరల్ మేనేజర్ చాంద్బాషా, ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ శ్రీని వాసమూర్తి, చింతకొమ్మదిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి, ఇండస్ట్రియల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరయ్య ఇండస్ట్రియల్ వర్కర్లు, పాల్గొన్నారు.

# ఏ.ఆర్ డి.ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన .నాగేశ్వర రావు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** నూతన ఏ.ఆర్ డి.ఎస్.పి గా పి.నాగేశ్వర రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. 1996 సం. లో ఆర్.ఎస్.ఐ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి విశాఖపట్నం రూరల్, విజయ నగ రం తదితర జిల్లాల్లో విధులు నిర్వర్తించారు. 2010 సంవత్సరంలో ఆర్.ఐ గా పదోన్నతి పొంది విజయనగరం పి.టి.సి, విశాఖపట్నం లలో పనిచేశారు. 2022 లో డి.ఎస్.పి గా పదోన్నతి పొందారు. అనకాపల్లిలో ఎ.ఆర్ డి.ఎస్.పి గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా కడప జిల్లా కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట పరిధిలో చేపట్టాల్సిన విదలపై దృష్టి సాధిస్తానని పేర్కొన్నారు.

# కొప్పర్తి లో ఘనంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సి. యామిని సూచనల మేరకు, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో కొప్పర్తి ఇండస్ట్రీస్ లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్. బాబా ఫక్రుద్దీన్ గారు మాట్లాడుతూ, కార్మికులకు వారి హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎపీఎఫ్, ఈఎస్ఐ, ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్, ఎంప్లాయిస్ ఇన్సూరెన్స్ యాక్ట్, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21, 39 వంటి అనేక అంశాలపై విశదంగా తెలియజేశారు. అలానే సమాన పనికి సమాన వేతనం, మెటర్నిటీ బెనిఫిట్స్ యాక్ట్, దిశా చట్టం, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ, కుల, ఆదాయ, రేషన్ సర్టిఫికెట్లు, బాల్య వివాహాల నివారణ, నల్సా పథకాలు, మధ్యవర్తిత్వం, లోక్ అదాలతలు మొదలైన అంశాలపై సవివరంగా వివరించారు. ప్రజల కోసం ఉచిత న్యాయ సహాయం కోసం డయల్ చేయవలసిన హెల్ప్‌లైన్ నంబర్ 15100 మరియు సీనియర్ సిటిజన్ల కోసం 14567 నంబర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే, లింక్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రేష్మ (ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, కడప), ఎం. వెంకట ఈశ్వర్ ప్రసాద్ (సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, కడప), మిస్ ఆశా ప్రియా (స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి, కడప), కే. సురేంద్రారెడ్డి (ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రొద్దుటూరు), ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ చాంద్ బాషా, జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, చింతకొమ్మదిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి, పారా లీగల్ వాలంటీర్ ఈశ్వరయ్య, ఇతర ఇండస్ట్రియల్ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్వాగతం పలికిన మాజీ పట్టణ అధ్యక్షుడు

### జెండా ఊపిన సాగనంపిన వెంకటరామిరెడ్డి, సీఐ సీతారామరెడ్డిలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంటుకు వెళ్తున్న కడప క్రికెట్ జట్టు ను పులివెందుల తెలుగుదేశం నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, పులివెందుల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాంరెడ్డి, ప్రముఖ ఫిజియోథెరపీ డాక్టర్ వెంకట సాయి కిషోర్, టీడీపీ నాయకులు గంగాధర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులపాటు అనంత పురం ఆర్‌డిటి స్టేడియంలో జరగనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లా నుంచి వెళ్తున్న జర్నలిస్టుల క్రికెట్ టీంను వారు శుభాకాంక్షలు తెలిపి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ గుంటూరులో జరగగా ఉమ్మడి కడప జిల్లా జట్టు విజేతగా నిలిచింది మరొకసారి విజేతగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ,కెప్టెన్ రమణారెడ్డి, క్రీడా జర్నలిస్టులు భాస్కర్ రెడ్డి, శేషు,షరీఫ్ పటాన్, మురళి, సురేష్ ,అరుణ్ తో పాటు పులివెందుల జర్నలిస్టులు రమేష్, చంద్రమోహన్ రెడ్డి, వివేక్, జయ రామకృష్ణా రెడ్డి, కృష్ణ కుమార్, గంగిరెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# చేదు కాకరకాయతో చెప్పలేని లాభాలు!

### ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే పచ్చివే లాగించేస్తారు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** కాకరకాయ.. ఈ పేరు చెప్పగానే చాలా మంది బాబోయ్ అంటుంటారు.. నాకు ఈ పూట అన్నం వద్దు అని తినటం కూడా మానేస్తుంటారు. ఎందుకంటే... కాకరకాయలోని చేదు భయంతో చాలా మంది దాన్ని తినడానికి ఇష్టపడరు. కానీ, చేదు కాకరకాయ చేసే మేలేంతో తెలిస్తే మాత్రం వచ్చిగానే లాగించేస్తారని ఆయుర్వేద, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాకరకాయలో ఉండే పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నారు. తరచూ కాకరకాయ తింటే శరీరంలో కలిగే మార్పులేంటో ఇక్కడ తెలుసుకుందాం... కాకరకాయలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, బీటా కెరోటీన్, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తాయి. కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందుకే తరచూ కాకరకాయ తినడం వల్ల మలబద్దకం సమస్య తగ్గుతుంది. తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. అజీర్తి కూడా దరి చేరదు. కాకరకాయలో ఉన్న చేదు కడుపులో ఉన్న నులి పురుగులు, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. కాకరకాయ తరచుగా తినడం వల్ల శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కరిగి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందట. కాకరకాయలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇందులో యాంటీ అక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. కాకరకాయలు తింటే ఇన్ఫెక్షన్స్ వంటివి రావు. కాకరకాయలో యాంటీ అక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే ఫ్రీరాడికల్స్ వల్ల నష్టం రాదు, కణాలు ఆరోగ్యంగా మారుతాయి. కాకరకాయలో ఉండే మెగ్నిషియం, పొటాషియం గుండెని ఆరోగ్యంగా ఉండుతాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తాయి. కాకరకాయ తింటే గుండె సమస్యలు, స్ట్రోక్ వంటివి రావు, కాకరకాయలో ఉండే చేదు జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కాకరకాయలు తినడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుంది. కాకరకాయ క్యాన్సర్ రిస్క్ ను కూడా తగ్గిస్తుంది. వీటిలోని యాంటీ అక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా, క్యాన్సర్ బారిన పడకుండా చూస్తాయి. కాకరకాయలను తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు, ఆస్తమా, జలుబు వంటి సమస్యలు కూడా రావు. హెల్తీగా ఉండవచ్చు. కాకరకాయలో ఉండే పాలీపెప్టైడ్స్ అనేవి షుగర్ లెవెల్స్ను అదుపులో ఉంచుతాయి. క్రమం తప్పకుండా కాకరకాయ తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది. కాకర కాయ జ్యూస్ను ప్రతి రోజు తీసుకోవడం వల్ల మలేరియా, టైఫాయిడ్, కామెర్లు వంటి సమస్యలు రావట, కాకరకాయలో తక్కువ కెలరీలు ఉంటాయి.. అందువల్ల బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్న వారికి కాకరకాయ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాస కళ్యాణ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపంలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కల్యాణ మహోత్సవాలు దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఉభయ దాతలు సహకారంతో ఘనంగా నిర్వహించినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. శనివారం ఉదయం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవ విగ్రహాల ను ఉంచి విశేష పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలను పంచారు. ఈ కార్యక్రమం లో మఠం ఆస్థాన సిద్ధాంతి జనార్ధనా చారి, మఠం అర్చకులు బ్రహ్మం స్వామి(బేస్తార పేట), వీరబ్రహ్మం స్వామి,కేశవ స్వామి పాల్గొన్నారు.

## సెంబర్ చివరి నాటికి అన్ని గ్రామాలకు తాగు నీరందించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** డిసెంబర్ చివరి నాటికి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు పూర్తిస్థాయిలో తాగునీటీ అవసరాలను తీర్చే విధంగా అభివృద్ధి పనులకు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా పార్నపల్లె లోని చిత్రవతి బ్యలెన్సింగ్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రిజర్వాయర్ లోని అన్ని పంప్ హౌస్ లను, పులివెందుల వాటర్ గ్రిడ్ నిర్మాణాలను, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను, పరిశీలించి విస్తరణ పనులకు సంబంధించి పలు సూచనలిచ్చారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు డిసెంబర్ చివరి నాటికి పూర్తి స్థాయిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్లపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.


# ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఏఫ్ఏపిటివో బైక్ ర్యాలీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా శనివారం ఏఫ్ఏపిటివో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మైదుకూరు నియోజక వర్గ ఏఫ్ఏపిటివో నాయకులు రాష్ట్ర టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో మైదుకూరు ఎం ఆర్ సి నుండి తహసిల్దార్ కార్యాలయము వరకు బైక్ జాత నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి తప్పిస్తానని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు చేస్తానని, సి.పి.ఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తానని, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి బాబు అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూనే రాష్ట్రంలోని 12 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించిన పరిస్థితి కానీ, చర్చించిన పరిస్థితి కానీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలను, నిర్ణయాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం, సంక్షేమం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన దాదాపు 30 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవరకు స్పందన లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇంతవరకు చర్చించిన పరిస్థితి లేదన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు సంబంధించిన దస్త్రం ఆర్థిక శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా మూలుగుతుందన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్న డిమాండ్ చేయవలసిన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి సంవత్సరము 180 కోట్ల రూపాయలు హెల్త్ కార్డుల అమలు కొరకు చెల్లిస్తున్నప్పటికీ హెల్త్ కార్డు పై వైద్యానికి ఏ హాస్పిటల్లో అంగీకరించడం లేదన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వెంటనే ప్లస్ టూ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల, ఆదర్శ,1998,2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతన స్కేల్ కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే ఎంటీఎస్ ను అమలు చేయాలని కోరారు.ఏకీకృత సర్వీస్ రూల్స్, జేఎల్ పదోన్నతుల సమస్యపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచకపోవడంతో మూడు దశాబ్దాలుగా కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలతో విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి 7వ తేదీన రాష్ట్ర %ఖీూూాూ% ఆధ్వర్యంలో విజయ వాడలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తడనతరం మైదుకూరు తహసిల్దార్ వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో%ూుఖ% జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి %%.వెంకటసుబ్బయ్య చంద్రశేఖర్, కిరణ్ కుమార్, రమణయ్య నారాయణ ప్రసాద్ మనోహర్, నాయక్ రమేష్, రవికుమార్ నాగరాజు, విజయుడు నరసింహ రాజు , విజయ్ ,నరసింహ రాజు,మధు ఈశ్వరయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## 21న శివాలపల్లి వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద నవ(9) కుండియ గాయత్రి మహా యజ్ఞాలు

చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని శివాలపల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి(ఉరుకుంద వీరన్న స్వామి) దేవాలయం వద్ద ఈనెల 21 తేదీన అమావాస్య మంగళవారం ఉదయం 9 గంటల నుంచి నవ(9) కుండియ గాయత్రి మహా యజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ మహా యజ్ఞంలో పాల్గొనదల్చినవారు దంపతులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి హాజరుకావాలని కోరారు. గాయత్రి మహా యజ్ఞాలు నందు పాల్గొనదల్చినవారు ఈనెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలు లోపల భక్తులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తమ పేర్లను 9491777800 నెంబర్ కు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ మహా యజ్ఞాలకు హాజరయ్యే భక్తులకు ఆలయాన్ని సందర్శించే భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు.కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజ అభిషేకం..!





**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గంలోని వల్లేరవారి పల్లెగ్రామంలో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామికి  అశ్వయుజ మాసం రెండవ శనివారం సందర్భంగా పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా  నిర్వహించడం జరిగింది, పలు రకాల పుష్పలాతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని చేశారు,ఆలయ పూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది,ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు కన్నుల పండుగదర్శించుకున్నారు,వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామి,అమ్మ వారిని చూసినంత సేపు చూస్తూ ఉండాలి అనిపిస్తుంది అని ఆలయంలో ఉన్నంత సెపు మనసుకు ఎంతో మనశ్శాంతి ప్రశాంతత ఉంటుందని అలాగే మేము అనుకున్న పనులు మాకు సకాలం లో నేరావేరుతూ ఉన్నాయి అని ఈ ఆలయంలో కమర్షియల్ అలాగే బేధ వ్యత్యషాలు లేకుండా అందరిని ఒకే విధముగా చూస్తూ ఉంటారని వచ్చిన భక్తులు తెలిపారు. వల్లేరవారి పల్లె గ్రామానికి చెందిన కాకని పెంచలయ్య ధర్మపత్ని సుబ్బలక్షుమ్మ వీరి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన. సుబ్బరాయుడు  పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల సమర్థ నిర్వహణే ప్రొద్దుటూరు పోలీసుల పనితీరుకు నిదర్శనం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాల సమర్థ నిర్వహణే ప్రొద్దుటూరు పోలీసుల పనితీరుకు నిదర్శనమని టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి శనివారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచనలతో ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన, ప్రొద్దుటూరు పోలీసు యంత్రాంగం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల పలువురు పోలీసులపై బిరదజల్లే వ్యాఖ్యలు చేశారని, కేవలం వారికి పోలీసులు సహకరించలేదనే బాధ తోనే వారు ఇటువంటి వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అదేవిధంగా ఆ వ్యాఖ్యలు చేసిన వారే గత వైసీపీ ప్రభుత్వ తరహాలోనే నేటికీ పోలీసులు పనిచేస్తున్నారని మాట్లాడారని, అలా వారి పనితీరు వుంటే మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటీవల ఓ మీడియా సమావేశంలో ప్రవర్తించిన తీరు పై కేసు నమోదు చేయలేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పోలీసులను కేవలం వారి విధులను మాత్రమే సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారని వివరించారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటువంటి విమర్శలు మాని ప్రజా సమ స్యల పరిష్కారంపై మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లిలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ మామిళ్ళపల్లి మరియు మామిళ్ళపల్లి హరిజనవాడ రేషన్ షాప్‌లలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పుత్త నర్సింహా రెడ్డి గారి మరియు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు, డివిజన్ ఇంచార్జ్ శంకర్, నాయకులు నరసింహ యాదవ్, రవి, గంగాధర్ యాదవ్ మరియు విఆర్ఓ పాల్గొన్నారు. లబ్ధిదారులు ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ తీసుకునే ప్రక్రియ మరింత వేగవంతం, పారదర్శకంగా సాగుతుందని అధికారులు తెలిపారు.

# భారీ ర్యాలీతో ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం సూపర్ సక్సెస్

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి.. కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆటో వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావడంతో వారి జీవనశైలి ప్రమాదకరంగా మారడంతో వీరి జీవన శైలి ప్రమాదంగా మారిన విషయం  టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియడంతో తోటి మంత్రులను సమావేశ పరిచి కూటమి ప్రభుత్వములో ఆటో వృతిపై జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు ఆకలితో అలమటించకూడదని దృఢ సంకల్పముతో మంత్రుల కమిటీతో చర్చించి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్‌కి 15 వేల రూపాయల చొప్పున పంపిణీ చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాల జారీ చేయడంతో ప్రతి ఆటో డ్రైవర్‌కి ఈ పథకం ద్వారా 15వేల రూపాయలను వారి అకౌంట్లో జమ చేయడంతోవారి కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉంటుందని బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్  రెడ్డి రితీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం బద్వేల్ టీటీడీకళ్యాణ మండపం  వద్ద నుండి బివిఆర్ కాలేజీ ఆడిటోరియం వరకు భారీగాఆటో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బిజెపి నాయకులు  కూటమి కార్యకర్తలు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని సూపర్ సక్సెస్ చేశారు.  అనంతరం బి.వి.ఆర్ ఆడిటోరియంలో ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లను సన్మానించి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఒక్కొక్క ఆటో డ్రైవర్ ఖాతాలో రూ.15000 జమకావడంతో  తమ ఆనందాన్ని వ్యక్తం  చేశారు. ర్యాలీ అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలపై రితీష్ రెడ్డి మాట్లాడుతూ  బద్వేలు నియోజకవర్గంలో ఉన్న 1268 ఆటో డ్రైవర్లకు రూ. 15000 చొప్పున ఒక కోటి 90 లక్షల 20వేల రూపాయలు వారి ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. చాలా మంది ఆటో వాహనాలఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం కడపకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది ఈ సమస్యను తక్షణమే  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి బద్వేల్ పట్టణంలోనే ఆర్టీవో  ఆఫీసులో సేవలు కొనసాగేటట్లు చేస్తానని ఆటో డ్రైవర్లకుహామీ ఇచ్చారు.

ఈ పథకం ద్వారా ఎవరికైనా ఆటో డ్రైవర్లకు వారి అకౌంట్లో నిధులు జమ కాకపోతే మ రల ఒకసారి మున్సిపాలిటీ పరిధిలోని తమ సచివాలయాల అధికా రుల వద్దకు వెళ్లి పరిశీలన చేసుకోవాలన్నారు. అన్ని సర్టిఫికెట్లు ఉన్నవారికి ఈ పథకం ద్వారా కచ్చితంగా లబ్ధి పొందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి,బిజెపి పార్లమెంట్ సభ్యుడు  బొమ్మన సుబ్బరాయుడు,  బిజేపి జనసేన నాయకులు, బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి విజ యకుమార్, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, బద్వేలు నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్, రవాణా మరియు పోలీస్ అధికారులు కూతలు సంవత్సరంలోని నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి కమలాపురంలో భారీ స్పందన

### జై చంద్రబాబు నినాదాలతో -  వల్లూరు మండలం నుంచి భారీ ఆటో ర్యాలీ
### సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతోంది - టిడిపి నాయకుల..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకం కమలాపురం నియోజకవర్గంలో విజయవంతంగా అమలవుతోంది, శనివారం కమలాపురంలో జరిగిన కార్యక్రమానికి అన్ని మండలాల నుంచీ ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురంలో ఏర్పాట్లు జరగగా, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి నేతృత్వంలో, దిగువపల్లి గ్రామం నుంచి టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ కమలాపురం వైపు బయలుదేరింది, ర్యాలీలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు జై చంద్రబాబు, జై పుత్తా  సంక్షేమానికి మా కృతజ్ఞతలు అంటూ నినాదాలు చేయడం విశేషం, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్నా, ఆటో డ్రైవర్ల ఆదాయం దెబ్బతినకూడదన్న దృక్పథంతో ప్రతి డ్రైవర్‌కు రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించడం గొప్ప సంకల్పమని వారు అభిప్రాయపడ్డారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమాన్ని ప్రతీ ఇంటికి చేరవేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేధావితనం రాష్ట్ర అభివృద్ధికి అత్యవసరం, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం పరుగులు పెడుతోంది అన్నారు, కమలాపురం నియోజకవర్గంలో రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నేతృత్వంలో అన్ని మండలాల్లో అభివృద్ధి కొనసాగుతోందన్నారు, రైతులంతా రాజుగా బతకాలన్నదే పుత్తా వారి లక్ష్యమని అన్నారు, ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పుత్తా కుటుంబం ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించాలన్న సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు, కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ఆటో డ్రైవర్లు, నేతలు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్, మద్దూరి సురేష్, చిట్టిబాబు, రాజేష్, చంద్రారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు..

# వైయస్ జగన్ హయాంలోనే రాష్ట్రంలో సుపరిపాలన

### వైసిపి రాష్ట్ర ఎస్ఇసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోని సుపరిపాలన జరిగిందని వైయస్సార్సీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా నియమితులైన  కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. రాష్ట్ర వైసిపి ఎసిసి సభ్యుడుగా నియామకమైన తర్వాత కమలాపురంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నో రకాల మతలబులు చేస్తున్నప్పటికీ 2029 లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదవి చేపట్టడం తథ్యమన్నారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు .ప్రచారాల కోసం కూటం నాయకులు పని చేస్తూ ఉంటే ప్రజల సంక్షేమం కోసం జగన్ మోహన్ రెడ్డి నాడు నిజాయితీతో నిబద్ధతతో విశ్వాసంతో నమ్మకంతో  పని చేశాడన్నారు.తన నియామకానికి పూర్తిస్థాయిలో సహకరించిన  పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డికి  సహకరించిన ప్రతి నాయకుడికి ధన్యవాదాలు తెలుపుతున్నా నన్నారు.  వైయస్సార్ పార్టీ విధానాల పట్ల నిబద్ధతతో అకుంఠిత  దీక్షతో పనిచేసి జగన్ మోహన్  రెడ్డిని ముఖ్యమంత్రి చేసేంతవరకు తాము పూర్తిస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.